# హనుమంతుడి వీణ



**'మిత్రవింద'**

“ఏం జరిగింది నాయనా? ఎందుకలా దిగాలుపడి నడుస్తున్నావ్?” హనుమంతుడు వీణ తీగల్ని సరిచేసుకుంటూ ప్రశ్నించాడు.

నడుస్తున్న వ్యక్తి ఆగాడు.

“దిగులుగాక ఏమిటండీ? పెద్దకుటుంబం. ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయ్! రెండు రోజులనుంచీ పొయ్యిలో పిల్లి లేవలేదు. పిల్లలు ఆకలో అంటూ ఒకటే గోల, అప్పు పుడుతుందేమోనని కాలికి బలపం కట్టుకొని తెలిసిన వాళ్లందరి దగ్గరకూ వెళ్ళాను. వట్టి చేతులతో ఇంటికి వెళ్తున్నాను”. హనుమంతుడు సహాయం చేస్తాడేమోనన్న ఆశతో ఓపిక లేక పోయినా నిల్చుని సమాధానం చెప్పాడు ఆ బక్క చిక్కిన మానవుడు.

“అంతేనా నాయానా! లక్ష్మి చంచల మైంది. ఇవ్వాళ ఉంటుంది. రేపు పోతుంది. ఏదో ఒకపని చేసుకోవాలి మరి! కష్టపడాలి.”

“కష్టం అక్కరకు రాలేదు తాతా! ఈ ఊరొచ్చి కూరగాయల దుకాణం పెట్టుకున్నాను. ఆ వ్యాపారం కూడా పాడయిపోయింది. డబ్బు చేతిలో లేకుండా ఏం వ్యాపారం చెయ్యడం?”

“నిరాశపడకు నాయనా! నిరాశ మనిషిని కుంగదీస్తుంది. ఆశే జీవితం. ఉండాలేగాని ఒక ఉద్యోగం పోతే ఇంకో ఉద్యోగం, ఒక వ్యాపారంలో పోతే మరో వ్యాపారం చేసుకోవచ్చు!”

“ఇంతవరకూ ఆ ఆశమీదే బతికా. ఇప్పుడు ఆ ఆశ కూడా నన్ను వదిలేసింది.”

“చింతించకు నాయనా! చింతించకు! అవి వివేకుల కుండాల్సిన లక్షణాంకావు. చదువుకున్నవాడివి, నీ జ్ఞానాన్ని ఎవరూ తీసుకోలేరు. ఇవ్వాళ కాకపోతే రేపయినా దానికి గుర్తింపు వస్తుంది.”

“అయ్యా స్వామీ నాకు చదువులేదు. పదేళ్లవయసు నుంచే కాయకష్టంచేసి బతికినవాణ్ని!”

“దానికేముంది! ఎవరూ పుడుతూనే చదువుతో పుట్టరు. వెధవ చదువు! ఎందుకులే! కండలు తేలిన నీ శరీరం... చిన్నతనం నుంచీ కాయకష్టానికి అలవాటు పడ్డ దేహం నీకుంది అంతకంటే ఇంకేం కావాలి.”

పకపక నవ్వు వినిపించి, తల వంచుకొని వీణ తీగల్ని సవరిస్తున్న హనుమంతుడు ఠక్కున తలఎత్తాడు ఎదురుగా వున్న కళేబరాన్ని చూసి నాలుక కరుచుకున్నాడు.

“కండలు తేలిన శరీరమా? ఒకప్పుడు ఉండేది. నా కండల్ని నేనే తింటూ కొంతకాలంగా బతుకుతున్నాను. ఇప్పుడు అవీ లేవు ఎముకలు మాత్రం మిగిలాయి.”

“అంతేగద నాయనా! మరీ అంత నిరాశపడకు! నువ్వు ఈ సమాజంలో ఒకడిగా బతుకు. చెట్టునుంచి వేరయిన కొమ్మ చచ్చిపోతుంది. సమాజాన్ని దూషిస్తూ, దానికి దూరంగా పోకు!”

“ఏమిటయ్యా నీ ముసలి గోలా నువ్వూనూ. నేను సమాజం నుంచి దూరంగా పోవడం ఏమిటి? నేను బీదవాణ్ని! తిండికి లేని వాణ్ణి! సమాజమే నన్ను దూరంగా నెట్టేస్తూ ఉంది. తిరస్కరిస్తూ ఉంది.

''అదుగో అదేవద్దు నాయనా ! తియ్యగా మాట్లాడటం నేర్చుకో! వినయ విధేయతలు మనిషి వెలకట్టలేని సిరిసంపదలు ! ఓర్పు కావాలి!'' ''హూ ఓర్పు!చాలా రోజులు ఓర్పు వహించాను. చేదును మింగుతూ తియ్యగా మాట్లాడలేను వినయ విధేయతలు సిరి సంపదలా? అవి మనిషి ఆకల్ని తీరుస్తాయా? నీకేం కడుపు నిండా తిని, సంగీతం పాడుకుంటూ ఎన్ని కబుర్లయినా చెప్తావ్! నా కడుపులో మంట, నా బిడ్డల కడుపుల్లో ఆకలి జ్వాలలు... ఈ సమాజాన్ని మాడ్చి మసి చెయ్యాలని ఉంది.'' కసిగా అన్నాడు.

''తప్పు నాయనా! అంత మాట అన కూడదు. ఈపుణ్య భూమిమీద హింస పనికి రాదు. ఎందరో మహర్షులు పుట్టిన గడ్డ ఇది. మరెందరో మహా పతివ్రతలు జన్మించిన దేశం ఇది మన ఆర్ష సాంప్రదాయం చాలా గొప్పది. మహత్తరమైన సంస్కృతి మనకు మన పూర్వులు ఇచ్చి వెళ్ళారు. అందుకే ఏది ఉన్నా లేకపోయినా ఆ పరమాత్ముని మీద అచంచల విశ్వాసం, భక్తి మాత్రం మనదేశ ప్రజల హృదయ పేటికల్లో భద్రంగా ఉన్నాయి

''అయితే ఏమంటావయ్యా ! నీ సోది పాడుగానూ !''

''అన్నీ మర్చిపోయి ఆ లీలా మయుని ధ్యానించు, ఈ బాధల్ని మర్చిపో !''

''నీ యవ్వ ! నీలాంటోళ్ళుండబట్టే ఈ దేశం ఇట్లా ఉంది. ఉగ్గుపాలతో కర్మ సిద్ధాంతాల్ని బోధించి ప్రజల్ని చవటల్లా గా తయారు చేశారు ధూత్ ! లే ముందు ఆక్రమించి'' అంటూ వీణ ఎత్తి నేలకేసి కొట్టాడు

కాని వీణను కిందపడకుండా అందు కున్నాడు హనుమంతుడు.

''శభాష్ ! నేను ఆశించింది కూడా ఇదే. ఇక వెళ్ళు వత్సా !'' ''వస్తా తాతా !''

''మంచిది వత్సా ! నీకు కావాల్సిందాని కోసం పోరాడు! ప్రాణం పోతుందని భయ పడకు.'' ''చిత్తం స్వామీ !'' *


## రూ. 10,000 విలువగల బహుమతులు గెలవండి

(ఎంట్రీ ఫీజు ఉచితం)

10,000 రూ॥ విలువ చేసే, టెలివిజన్, స్కూటర్, ట్రాన్సిస్టర్లు, అందమైన చీరలు, వాచీ, కెమేరాలను ఉచితంగా గెలుచుకోండి. ఇది పాపులారిటీ పథకం.

ప్రక్కన చూపిన గడులలో 10 (పది) నుండి 18 (పద్దెనిమిది) వరకూ గల అంకెల ను ఉపయోగిస్తూ మొత్తం 42 (నలభై రెండు) వచ్చేటట్లుగా గళ్లను నింపండి. ఒక అంకెను ఒకే సారి ఉపయోగించాలి.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ముగింపు తేదీ : 20-11-77

మీ సమాధానాన్ని తెల్ల కాగితంపై పోస్టు ద్వారా ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మీ పూర్తి ఎడ్రస్సు పిన్ కోడ్‌తో సహా వేసి పంపండి. ఒక కుటుంబం నుండి ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరించబడుతుంది ప్రతి ఎంట్రీ దారు నిబంధనలను అనుసరించి బహుమతులను పొందగలుగుతాడు. మొదట చేరిన ఎంట్రీకి రూ. 100/- అందజేయబడుతుంది. ఉచిత సమాధానం కోసం మాకు వ్రాయండి. వివాదాలు ఢిల్లీ కోర్టులోనే. అన్ని విషయాలలోను ప్రమోటర్లదే తుది నిర్ణయం.

THE ADVERTISENT MANAGER

SANYO INDIA CORPN. 3197, Dassan Street, DELHI-6